# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 113
పేజీలు : 08 | వెల: రూ.5/-

గురువారం
జనవరి 23, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




8లో..

## ఆటో డ్రైవర్ హత్య కేసులో నిందితుడి అరెస్ట్

- ఇరువురి మధ్య ఘర్షణకు అక్రమ సంబంధమే కారణం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ దేవేందర్ రెడ్డి






# వర్ధన్నపేట బీజేపీలో.. కుటుంబ రాజకీయం

- కొండేటి శ్రీధర్ ఒంటెద్దు పోకడలు
- తన వారికే పార్టీ పదవులు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న స్థానిక బీజేపీ నేతలు
- పార్టీకి నష్టం కలిగేంచే తీరుపై ఆగ్రహం
- అధిష్టానానికి లేఖాస్త్రం

కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకమని చెప్పకొనే బీజేపీ తాజాగా కుటుంబ రాజకీయాలకు అడుగులు పడుతున్నాయి. ఆది నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలను కాదని, కొత్తగా వచ్చిన నేతలను నెత్తిన పెట్టుకుంటున్నారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సంస్థాగత ఎన్నికలలో ఇప్పడు కొత్త చిచ్చు రగులుతోంది. బీజేపీ డివిజన్, మండల అధ్యక్షుల ఎన్నికలే ఈ చిచ్చుకు ఆజ్యం పోశాయి. కార్యకర్తల అభిప్రాయం, క్రియాశీలక సభ్యుల కోరిక మేరకు బూత్ అధ్యక్షుల అభిప్రాయం పరంగా డివిజన్, మండల అధ్యక్షులను ఎన్నుకోవాలి, కానీ ఇవి సక్రమంగా జరగడం లేదు. అభిప్రాయ సేకరణలో పేరు లేని వారిని కూడా పరిగణలోకి తీసుకొని డివిజన్, మండల అధ్యక్షులుగా ప్రకటిస్తున్నారు. దీంతో బీజేపీలో సంస్థాగత ఎన్నికలతో పార్టీ బలోపేతం అటుంచి బలహీన పడే పరిస్థితులు కనబడుతున్నాయి.

- వరంగల్ వాయిస్, ప్రతినిధి

వివరాలు2లో..



8లో..

## అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



8లో..

## తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ చాప్టర్ క్లోజ్

ప్రజలను రెచ్చగొడితే సహించేది లేదు | నాయిని రాజేందర్ రెడ్డి




8లో..

## ప్రజా పాలన కాదు.. నియంత పాలన

- మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య



2లో..

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర నష్టం

- ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

# వర్ధన్నపేట బీజేపీలో .. కుటుంబ రాజకీయం



- కొండేటి శ్రీధర్ ఓంటెద్దు పోకడలు
- తన వారికే పార్టీ పదవులు
- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న స్థానిక బీజేపీ నేతలు
- పార్టీకి నష్టం కలిగేంచే తీరుపై ఆగ్రహం
- అధిష్టానానికి లేఖాస్త్రం

కుటుంబ రాజకీయాలకు వ్యతిరేకమని చెప్పుకొనే బీజేపీ తాజాగా కుటుంబ రాజకీయాలకు అడుగులు పడుతున్నాయి. ఆది నుంచి పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలను కాదని, కొత్తగా వచ్చిన నేతలను నెత్తిన పెట్టుకుంటున్నారు. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సంస్థాగత ఎన్నికలలో ఇప్పుడు కొత్త చిచ్చు రగులుతోంది. బీజేపీ డివిజన్, మండల అధ్యక్షుల ఎన్నికలే ఈ చిచ్చుకు ఆజ్యం పోశాయి. కార్యకర్తల అభిప్రాయం, క్రియాశీలక సభ్యుల కోరిక మేరకు బూత్ అధ్యక్షుల అభిప్రాయం పరంగా డివిజన్, మండల అధ్యక్షులను ఎన్నుకోవాలి, కానీ ఇవి సక్రమంగా జరగడం లేదు. అభిప్రాయ సేకరణలో పేరు లేని వారిని కూడా పరిగణలోకి తీసుకొని డివిజన్, మండల అధ్యక్షులుగా ప్రకటిస్తున్నారు. దీంతో బీజేపీలో సంస్థాగత ఎన్నికలతో పార్టీ బలోపేతం అటుంచి బలహీన పడే పరిస్థితులు కనబడుతున్నాయి.

**– వరంగల్ వాయిస్, ప్రతినిధి.**

భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా సంస్థ గత ఎన్నికల్లో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం(117 ఎస్సీ రిజర్వుడ్) అభిప్రాయ సేకరణ అన్ని మండలాల్లో, డివిజన్లలో సేకరించారు. కానీ కార్యకర్తల అభిప్రాయం, క్రియాశీలక సభ్యుల కోరిక, బూత్ అధ్యక్షుల అభిప్రాయం మేరకు డివిజన్,మండల అధ్యక్షులు ఎన్నిక సక్రమంగా జరగడం లేదు. అభిప్రాయ సేకరణలో పేరు లేని వారిని కూడా పరిగణలోకి తీసుకొని, డివిజన్, మండల అధ్యక్షులుగా ప్రకటించారు. దీనివల్ల వర్ధన్నపేట నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ చాలా నష్ట పోవడం జరుగుతుంది. వర్ధన్నపేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ మూడుసార్లు ప్రాతినిధ్యం వహించి ఎమ్మెల్యేలుగా గెలుచుకున్నారు. కానీ, ఇప్పుడు వేరే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తులను పార్టీలో చేర్చుకోవడం వల్ల పార్టీలోని సీనియర్ కార్యకర్తలను పట్టించుకోకుండా ఒంటెద్దు పోకడలు పోతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన అభ్యర్థి ఓడిపోవడానికి ఈ నేతల తీరే ప్రధాన కారణమని బీజేపీ నాయకులే బాహాటంగా విమర్శిస్తున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థికి 12 వేల ఓట్లు లభించాయి. అది ముఖ్య కార్యకర్తల ఓట్లు మాత్రమే, కొత్తగా బీజేపీలో చేరిన వారితో వచ్చిన ఏ ఒక్క కార్యకర్త భారతీయ జనతా పార్టీకి ఓటు వేయలేదని మొదటి నుంచి బీజేపీలో ఉన్న నేతలు చెబుతున్నారు. అలా వచ్చిన నాయకులు బీజేపీ పేరు చెప్పుకొని డబ్బులు వెనుకేసున్నారు తప్పా పార్టీ బలోపేతానికి కృషి చేసింది లేదని మండి పడుతున్నారు.

### ఒకే కుటుంబానికి మూడు పదవులా..

కాంగ్రెస్ నుంచి బీజేపీలో చేరిన కొండేటి శ్రీధర్ వర్ధన్నపేట నియోజకవర్గంలో తన కుటుంబ సభ్యులకు, అనుచరులకు మాత్రమే పదవులు ఇప్పించుకున్నారంటే పార్టీ పరిస్థితి ఏ తీరును మారింతో అర్థం చేసుకోవచ్చు. అలాగే, ఇటీవల సంస్థాగత ఎన్నికలలో తమ వారికే డివిజన్, అధ్యక్ష పదవులు ఇప్పించుకున్నారు. పర్వతగిరి మందింతో ఆది నుంచి బీజేపీని పట్టుకొని ప్రయాణం సాగిస్తున్న నిఖార్సైన బీజేపీ కార్యకర్తలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. ఇటీవల జరిగిన సంస్థాగత ఎన్నికల్లో భాగంగా అభిప్రాయ సేకరణను పక్కకు పెట్టి కుటుంబ పరిపాలనకు పెద్దపీట వేయడంతో వర్ధన్నపేట నియోజకర్గంలో బీజేపీ విమర్శలు పాలవుతుంది. ఇతర పార్టీలను కుటుంబ పరిపాలన అని విమర్శించేటప్పుడు బీజేపీ కూడా తన విధానాన్ని సరిచూసుకోవాల్సిన అవసరం ఉంది. వర్ధన్నపేట మండలంలో రాష్ట్ర దళిత మోర్చా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, (శ్రీధర్ తమ్ముడు) కొత్తగా మండల అధ్యక్ష ఎన్నికల్లో అభిప్రాయ సేకరణలో లేని పేరుని తీసుకొచ్చి కొండేటి అనితను మండల అధ్యక్షురాలిగా ప్రకటించడంతో ఈ తీరుపై మొత్తం వర్ధన్నపేట బీజేపీ నేతలు మండిపడుతున్నారు.

### నిఖార్సైన బీజేపీ కార్యకర్తకు గుర్తింపేదీ..?

వరంగల్ జిల్లా పార్టీలో కూడా వర్గ పోరు అధికంగా ఉండడం వల్లనే గత పార్లమెంట్ ఎలక్షన్లలో బీజేపీ గెలవలేకపోయింది. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను గుర్తించి పార్టీ అభివృద్ధి కోసం పని చేసే వారిని పార్టీ పదవుల్లో నియమించడం ద్వారా పార్టీ ముందుకెళుతుంది తప్ప పార్టీ పదవుల కోసం లేదంటే నామినేటెడ్ పోస్టుల కోసం పోరాడేవారికి పెద్దపీట వేస్తే బీజేపీ బలోపేతం అటుంచి కనుమరుగయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందనే సత్యాన్ని బీజేపీ అధిష్టానం గుర్తించాలి. లేకుంటే పార్టీ నియోజకర్గంలో నామ రూపాలు లేకండా పోయే అవకాశాలు ఉన్నాయని బీజేపీ నేతలే విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోతే బీజేపీ తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది.

### కొండేటి శ్రీధర్ తీరుపై అధిష్ఠానానికి ఫిర్యాదు..



మూడు పదవులు పొందిన కొండేటి శ్రీధర్ తీరుపై భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ భారతీయ జనతా పార్టీ వ్యవహారాల ఇంచార్జి సునీల్ బన్సాల్ కు వర్ధన్నపేటకు చెందిన బీజేపీ నేత, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి లేఖ రాశారు. చిన్నప్పటి నుంచి ఆర్ఎస్ఎస్ స్వభావం కలిగిన, విద్యార్థి పరిషత్ లో పనిచేసి ఇప్పుడు భారతీయ జనతా పార్టీకి పని చేస్తున్న వారిని నిర్లక్ష్యం చేస్తూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నాడని కూలంకషంగా ఆ లేఖలో పేర్కొన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ప్రలోభాలకు, ఒత్తిడికి లొంగకుండా పార్టీ కోసం పనిచేస్తున్న వారికి గుర్తింపు కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బు చూపించి ప్రలోభ పెట్టిన పార్టీ మారని వ్యక్తులను, నిఖార్సైన బీజేపీ కార్యకర్తలను, నేతలను మండల అధ్యక్షులుగా కాకుండా అడ్డుకున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర నష్టం

- కేయూలో బీసీ రాజకీయ యుద్ధ భేరి సన్నాహక సమావేశం
- హాజరైన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

**వరంగల్ వాయిస్, కేయూ :** కాకతీయ యూనివర్సిటీ, జాఫర్ నిజామొద్దీన్ సెమినార్ హాల్ లో కేయూ బీసీ విద్యార్థి సంఘాలు, బీసీ టీచింగ్, నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశం బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ప్రతినిధులు, నిరుద్యోగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ మేడారపు సుధాకర్ అధ్యక్షతన నిర్వహించగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ బీసీ విద్యార్థులకు ఈడబ్ల్యూఎస్





రిజర్వేషన్ ద్వారా తీవ్రమైన నష్టం జరుగుతుందని, మోడీ ప్రభుత్వం తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను రద్దు కావడానికి అందరూ సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆరు శాతం ఉన్న అగ్రవర్ణాలు పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా బీసీ విద్యార్థుల పొట్టకొడుతున్నారని మండిపడ్డారు. అదే విధంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2న ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల గ్రౌండ్ లో బీసీ రాజకీయ యుద్ధ భేరి సభ విజయవంతానికి కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. అలాగే, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టె జానయ్య, సంఘం సూర్యారావు, కేయూ బిసి సెల్ డైరెక్టర్ ఆకుతోట శ్రీనివాస్,బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం ప్రతినిధులు, నిరుద్యోగ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నరేష్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కేయూ ఇంచార్జ్ ఆరెగంటి నాగరాజు గౌడ్, కేయూ పరిశోధక విద్యార్థులు మహబూబ్ పాషా, శ్రీనివాస్, సోమరాజు, తిరుపతి, శృంగరపు విష్ణువర్ధన్, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు వల్లాల తిరుపతి, తోట ప్రభాకర్, వేణు, రమేష్ చంద్ర, నవీన్ తదితర బీసీ సంఘాల నాయకులు, బీసీ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.



# చిట్ట చివరి లబ్దిదారుడికి కూడా న్యాయం చేస్తాం

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**వరంగల్ వాయిస్, గణపురం :** అర్హులైన చిట్ట చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొండాపురం, ధర్మారావు పేట గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన, గ్రామ, వార్డు సభలల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ జనవరి 26 నుంచి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ పథకం, రేషన్ కార్డుల పంపిణీకి సంబంధించి గత మూడు రోజులుగా గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లిస్టు లో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఇంకా అర్హులైన వారు ఉండి జాబితాలో పేరు లేనివారు తిరిగి దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను కూడా పరిశీలించి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
గురువారం, జనవరి 23, 2025

# అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు

➲ అధికారులు సమన్వయంతో పనిచేయాలి
➲ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, కాజీపేట :** రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేయబోతుంది. ఈ పథకాల వివరాలు డివిజన్ లో ప్రజలకు తెలియచేసి మీ అభిప్రాయాలను సేకరించడానికి ఈ వార్డు సభను ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ 62 వ డివిజన్ లో ఏర్పాటు చేసిన వార్డు సభలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గర ఉన్న వివరాల ఆధారంగా రేషన్ కార్డ్ లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదలందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుంది. ఎవరైనా కొత్తగా దరఖాస్తులు ఇవ్వదలుచుకుంటే వీటిని స్వీకరించి అధికారులు పరిశీలిస్తారు. ప్రజాపాలనాలో దరఖాస్తు చేయని వారు, చేసిన కూడా ఈ జాబితాలో పేరు లేని వారు మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు అర్హులైనందరికి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, డివిజన్ అద్యక్షుడు పలడుగుల ఆంజనేయులు, సీనియర్ నాయకులు నాగపురి లలితమ్మ, ఏంవీ రాజు, బాబు రావు, రంగు సుధీర్, నాగపురి రామ్ కీ గౌడ్, బి.ప్రేమ చందర్,





ప్రకాష్ రెడ్డి, లింగారెడ్డి, అధికారులు డీసీ.రవీందర్, తహసీల్దార్ భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం..

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 8వ డివిజన్ గుడిబండల్ వద్ద స్మార్ట్ సిటీ కింద రూ.1 కోటి రూపాయలతో గుండి బండల్ నుండి టైలర్ స్ట్రీట్ వరకు నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన, శిలాఫలకాన్ని ప్రారంభించారు. అలాగే, నగరంలోని 5 వ డివిజన్ లో నిర్వహించిన వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మి కుమారి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తక్కలపల్లి మనోహర్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మణ్, మాజీ కార్పొరేటర్లు పుప్పల ప్రభాకర్, వీరగంటి రవీందర్, నాయకులు పులి రాజు, నలుబోల సతీష్, జిల్లా మహి ళా కాంగ్రెస్ అధ్యకురాలు బంక సరళ, మహమ్మద్ జాఫర్, మన్నన్, సంసాని వంశీ, సందీప్, స్థానిక కార్పొరేటర్ పోతుల శ్రీమాన్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, కార్పొరేటర్ స్వామి చరణ్, వీరగంటి రవీందర్, మిర్యాల్ కార్ దేవేందర్, డివిజన్ అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, నాయకులు కోడిపాక గణేష్, సిరబోయిన సతీష్, గుత్తికొండ సురేందర్, అనిత్ , రాజేశ్వరి, మెట్టుపల్లి రాణి, తదితరులు పాల్గొన్నారు.

# పోగు అశోక్ కు గిడుగు జాతీయ పురస్కారం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు పోగు అశోక్ కు గిడుగు జాతీయ పురస్కారం లభించింది. తెలుగు భాష వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు వర్ధంతి వేడుకల సందర్భంగా గిడుగు రామ్మూర్తి పంతులు ఫౌండేషన్ వారు రెండు తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాలలో అద్భుత ప్రతిభను చూపిన వారికి, వివిధ సేవా కార్యక్రమాలను చేసిన వారికి గిడుగు జాతీయ పురస్కారాలతో సత్కరిస్తారు. ఈ సందర్భంగా నిన్న రాత్రి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధా రాణి, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ అధ్యక్షులు గిడుగు రామ్మూర్తి పంతులు ముని మనవరాలు క్రాంతి కృష్ణ, ప్రముఖ అనువాదకురాలు డాక్టర్ విజయలక్ష్మి పండిట్,



నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళా రత్న డాక్టర్ బిక్కి కృష్ణ, ఐఆర్ఎస్ డాక్టర్ విద్యాధర్ తదితరుల ప్రముఖుల చేతుల మీదుగా పోగు అశోక్ అవార్డు సర్టిఫికెట్ శాలువా, షీల్డ్ అందుకున్నాడు. ఈ సందర్భంగా జాతీయ పురస్కారం పొందిన ఉపాధ్యాయుడు అశోకుని మండల విద్యాధికారి శ్రీధర్, పాఠశాల ఇంచార్జి హెడ్మాస్టర్ పుట్టా రమేష్, ఉపాధ్యాయ బృందం అభినందించింది.

# కార్మిక భవన పరిరక్షణకు లక్ష సంతకాలు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అజం జాహీ కార్మిక భవన పరిరక్షణ కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన లక్ష సంతకాల సేకరణలో భాగంగా నేడు లక్ష్మీపురంలోని కూరగాయల మార్కెట్ లో నిర్వహించిన కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా కార్మిక భవనం ఉన్నప్పుడు వివిధ అంశాల మీద ఎన్నో రకాలుగా ఆ కార్మిక భవనం కార్మికులకు ఒక నీడలా నిలిచింది. స్థానిక మంత్రి భర్త కొండా మురళి, బడా వ్యాపారవేత్త కలిసి ఆ భవనాన్ని కూల్చి కమర్షియల్ కాంప్లెక్స్ కు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన విషయం వరంగల్ ప్రజానీకానికి అందరికీ తెలిసిన విషయమే, అప్పుడు మా భారతీయ జనతా పార్టీతో సహా అఖిలపక్ష నేతలతో కలిసి ఆ పనులను నిలిపివేసి అది కార్మికులకు చెందే విధంగా అనేక కార్యక్రమాలు నిర్వహించాం. అప్పుడు కొండా మురళికి ఉన్న తెలివితో అది కమర్షియల్ కాంప్లెక్స్ అనే నేను రాలేదు. ఏదో ఓ సిటీలో జరుగుతున్న భూమి పూజకు వచ్చానని, మాయ మాటలు చెప్పి నేనెప్పుడూ కార్మికులకు అండగా ఉండి. నా సొంత డబ్బులతో మళ్లీ ఆ కార్మిక భవనాన్ని నిర్మానిస్తానని హామీ ఇచ్చి ఇప్పటికే నెల దగ్గరికి వచ్చిన ఏ ఒక్క పని జరగకపోగా కోర్టు నుంచి స్టే తెచ్చుకునే విధంగా బడా వ్యాపారవేత్తకు సలహాలు సూచనలు ఇస్తున్నారని మండిపడ్డారు. కొండా మురళి చేసే ప్రతి కార్యక్రమాన్ని వరంగల్ ప్రజానీకం చూస్తుంది. ఆ కార్మిక భవన



స్థలం జోలికి వెళ్లిన బీఆర్ఎస్ పార్టీకి వరంగల్ ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో అందరికీ తెలిసిందే అదే గతి మీకు పర్తిస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, బీజేపీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునారెడ్డి, తాబేటి వెంకట్ గౌడ్, గడల కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మార్టిన్ లూథర్, కార్మిక భవన పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఆకెన వెంకటేశ్వర్లు, చెరువుల, భూముల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల లక్ష్మణ్, కాశిబుగ్గ జేఏసీ కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ, గుత్తికొండ రవి, బీజేపీ ముఖ్య నాయకులు, కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తూర్పు నియోజకవర్గంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్ర ప్రదేశ్ విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిలువేరు రవీందర్ మాట్లాడుతూ యువగళం పేరుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రజల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలో వచ్చిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేస్తున్న వ్యక్తి లోకేష్ అని కొనియాడారు.

## మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో రూపోందించిన మున్నూరు కాపు సంఘం క్యాలెండర్ ను గురువారం అటవీ, దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండా సురేఖ-కొండా మురళి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కటకం పెంటయ్య, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కనుకుంట్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి పేరుకారి శ్రీధర్, కోశాధికారి పూజారి సత్యనారాయణ, మాందా రాకేష్, మేడిది మధుసూదన్, పల్లం పద్మ, రవి, సతీష్, డివిజన్ నాయకులు, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు రావాలని మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్థానిక బట్టల బజార్ లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆలయ కమిటీ, పూజారులు, ఆలయ ఈవో ఆహ్వానించారు. ఈ మేరకు ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డి, అర్చకులు మంత్రి సురేఖను హనుమకొండ రాంనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందించారు. మంత్రికి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శాలువాతో సన్మానించి, వేదాశీర్వచనం చేశారు. ఫిబ్రవరి 1 నుంచి 6 వరకు బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మంత్రి సురేఖకు తెలిపారు. ఫిబ్రవరి 4న కల్యాణోత్సవం, ఫిబ్రవరి 5న రథోత్సవాలను నిర్వహించనున్నట్లు వివరించారు. దాతల సహకారంతో దేవాలయానికి సమకూరిన నూతన రథాలను బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రారంభించాలని వారు మంత్రిని కోరారు. భక్తుల సౌకర్యార్థం చేస్తున్న ఏర్పాట్లను మంత్రి సురేఖ ఆరా తీశారు. బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే పరిస్థితుల నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆలయ సిబ్బందికి మంత్రి సురేఖ సూచించారు.

## సీపీని కలిసిన నెక్కొండ సీఐ శ్రీనివాస్



**వరంగల్ వాయిస్, నెక్కొండ :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నెక్కొండ నూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్.శ్రీనివాస్ గురువారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను కమిషనర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ప్రజలు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగానే నీతి నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని నూతన సర్కిల్ ఇన్ స్పెక్టర్ కు సీపీ సూచించారు.

## రేపు రాష్ట్ర కౌన్సిల్ సమావేశం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** హైదరాబాదు హిమాయత్ నగర్ లోని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం ఉదయం 11 గంటల 30 నిమిషాలకు నిర్వహించనున్నట్లు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నరసింహ, ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.బాలసుబ్రమణ్యం, ఎన్ హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశానికి 33 జిల్లాలలో పనిచేస్తున్న ఆల్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్, జిల్లాకు ముగ్గురు చొప్పున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు భద్రత మాసోత్సవాలు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని డీఎఫ్ఓ జంక్షన్ స్కూల్ ఆటో డ్రైవర్స్, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కల్పించారు. స్కూల్ పిల్లలు ప్రయాణిస్తున్న ఆటోలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓవర్ లోడ్ తో ప్రయాణిస్తే కేసులకు గురికావలసి వస్తుందని హెచ్చరించారు. జీతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి 1 నుంచి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయుతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ వెంకట్ రెడ్డి అన్నారు..

## గ్రామ సభలతో ప్రజల్ని మభ్యపెడుతున్న ప్రభుత్వం

### బీజేపీ నేత కుందూరు మహేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనే దమ్ములేక ప్రజల్ని గ్రామసభలతో మభ్యపెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన హామీలు అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి రూ5 లక్షలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కుంటి సాకులు చెబుతూ తప్పుడు సర్వేలు నిర్వహించి అర్హులైన వారిని కూడా జాబితాలో నుంచి తొలగించి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రమే లిస్టులో పేర్లు చేర్చి అర్హుల జాబితా ప్రకటిస్తున్నారని మండిపడ్డారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెప్పే విధంగా భారతీయ జనతా పార్టీ ప్రజల తరపున పోరాడి ప్రజలకు రావలసిన పథకాలను ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సాధించే విధంగా పోరాటం చేస్తామని మహేందర్ రెడ్డి అన్నారు.

# జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలి

### ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు



**వరంగల్ వాయిస్, పరకాల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల జాబితాలో పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవాలి పెద్ది ఆంజనేయులు అన్నారు. ఎంపీడీఓ గురువారం పరకాల మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 16 నుంచి అధికారులు ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ప్రకారం గ్రామాలలో విచారణ జరిపి అర్హుల జాబితా తయారు చేసి గ్రామ సభలో చదివి వినిపించిన మీదట పేర్లు రాని వారు దరఖాస్తు చేసుకోవడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రైతు భరోసా కోసం నాగారంలో 10, వెల్లంపల్లిలో 8, ఇందిరమ్మ ఇండ్లకు నాగారంలో 75, వెల్లంపల్లిలో 100, ఆత్మీయ భరోసాకు నాగారంలో 40, వెల్లంపల్లిలో 30, ఆహార భద్రత కార్డులకు నాగారంలో 180, వెల్లంపల్లిలో 132, దరఖాస్తులు సమర్పించినట్లు ఎంపీడీఓ తెలిపారు. జిల్లా కలెక్టర్ సలహాలు సూచనలతో ఈ రోజుతో మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలలో గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసినట్లు చెప్పారు. గ్రామ సభ తీర్మానం ప్రకారం వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు. తహసీల్దార్ ఏవీ. బాస్కర్, వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజల పాల్గొన్నారు.

## వార్డు సభలతో పేదలకు సంక్షేమ ఫలాలు

### కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వార్డు సభల ద్వారా పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశ్యమని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. గురువారం 42వ డివిజన్ రంగసాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్ లో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అధ్యక్షతన ప్రజాపాలన వార్డుసభ జరిగింది. ఈ వార్డు సభలో కార్పొరేటర్, అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రజాపాలన వార్డుసభ కార్యక్రమంలో డివిజన్ క్లస్టర్ ఆఫీసర్ అనిల్ కుమార్, వరంగల్ ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వర్ రావు, డివిజన్ ఆఫీసర్ ఆరోగ్యం, మాజీ కార్పొరేటర్ కెడల పద్మ జనార్ధన్, నాయకులు ఎలుగు సాంబేశం, దామెరకొండ కరుణాకర్, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత, బోలుగొడ్డు అనిల్, పూసల కిరణ్, జింక రమేష్, విలాసాగరం శ్రీను, సయ్యద్ బషీర్, మునుకుంట్ల చంద్రమౌళి, వనం వేణు, కంచ మల్లయ్య, కంచన్ నరేష్, పాలకుర్తి సుమన్, బండ్ల ప్రవీణ్, శంకేసి అనిల్, అవునూరి కుమార్, ఆవునూరి రవి, జింక కుమార్, మహిళలు మునుకుంట్ల విజయ, చిట్ల హేమలత, కానుగంటి పద్మ, భకి కల్పనలతో పాటు సానిటరీ ఇన్ స్పెక్టర్ కరుణాకర్, మెప్మా సీఓ ప్రవీణ్, శానిటరీ జవాన్లు అశోక్, రాజయ్య, ఆర్పీలు మాడిశెట్టి కవిత, బజ్జూరి సురేఖ, ఎలుగు రమ, చిమ్మని భార్గవి, బండారి శ్రీకళ, కైరకొండ మహేశ్వరిలతో పాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీఆర్సీ, పెండింగ్ డీఏలు వెంటనే ప్రకటించాలి

### టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ వరంగల్, ఖిలా వరంగల్ మండల శాఖల ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో వరంగల్ ఎంఈఓ అశోక్ కుమార్, ఖిలా వరంగల్ ఎంఈఓ ప్రసాద్, టీపీటీఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అశోక్ చేతుల మీదుగా వాల్ క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాము పొదుపు చేసుకొని అవసరాల కోసం పెట్టుకున్న జీపీఎఫ్, టీఎస్ జీఎల్ఐ లోన్లు, సరెండర్ లీవ్ బిల్లులు సంవత్సరానికి పైగా పెండింగ్ లో ఉండడం శోచనీయమని, వీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే ప్రకటించాలన్నారు. 01/07/2023 నుంచి అమలు చేయాల్సిన తెలంగాణ 2వ పీఆర్సీ నివేదికను వెంటనే తెప్పించుకొని అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ టీపీ టీఎఫ్ ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేస్తారని, ఉపాధ్యాయులందరూ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముజాహిద్ అలీ, జిల్లా కార్యదర్శి బి.పూర్ణచందర్, వరంగల్ జిల్లా పూర్వపు ప్రధాన కార్యదర్శి పి.మనోజ్, వరంగల్ మండల బాధ్యులు ఉమేష్, హరిప్రసాద్, దినేష్, నారాయణ రెడ్డి, ప్రసాద్, ఖిలా వరంగల్ మండల ఉపాధ్యక్షులు జహీరొద్దీన్, జె.కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కళాకారుడి కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** రాష్ట్రస్థాయి జాతీయస్థాయి ప్రభుత్వ ఆమోదిత కళాకారుడు గడ్డం సైదులును వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యుడు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు గురువారం పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. గురువారం మండలంలోని దౌలత్ నగర్, చౌటపెల్లి గ్రామాల పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రామాయణ, మహాభారతం వంటి యక్షగాన ప్రదర్శనలతో పాటుగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలైన బాల్యవివాహాలు, మూఢనమ్మకాలపై చైతన్య సదస్సు, ఆశ(ఎయిడ్స్), రైతు సంక్షేమం, ఆపరేషన్ డెంగ్యూ-దోమల నివారణ,కుటుంబ నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత, వన సంరక్షణ, జల సంరక్షణ, మన ఊరు-మన చెరువు సంక్షేమ కార్యక్రమాలు పై తెలంగాణా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ,తెలంగాణా రాష్ట్ర- భాష సాంస్కృతిక శాఖ, దేవాదాయశాఖ చలనచిత్ర- (వర్షం,సమ్మక్క సారక్క, అదివిష్ణు) ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రభుత్వం ఎంపిక చేసిన బృందంగా 4 దశాబ్దాలుగా అనేక ప్రదర్శనలు గడ్డం సైదులు చేశారన్నారు. అయినప్పటికీ గత పది సంవత్సరాల్లో తెలంగాణ ప్రభుత్వంలో ఏ ఒక్కరోజు గుర్తింపు ఇచ్చింది లేదని, ప్రస్తుత పరిస్థితులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, అలాగే జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందే అవార్డును అందించే విధంగా కృషి చేస్తానన్నారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తానని వారి కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కత్తుల వెంకన్న, ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ బందెల వెంకన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దొనికి కొమురయ్య, వర్ధన్నపేట నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ నాయకుడు కత్తుల శ్రీనివాస్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ మెంబర్ కత్తుల శ్రీశైలం, ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గం 32 డివిజన్ కరీమాబాద్ సుభాష్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మ రవి ముఖ్యఅతిథిగా పాల్గొని నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరవీరులలో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని వ్యక్తిత్వంతో, మాతృభూమి సేవకు తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత "నేతాజీ సుభాష్ చంద్రబోస్" కు ఘన నివాళులని అన్నారు. సుభాష్ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాలలో..



**వరంగల్ వాయిస్, వరంగల్ :** శ్రీ విశ్వేశ్వర సంస్కృతాంధ్ర డిగ్రీ, పీజీ కళాశాల వరంగల్ ఆవరణలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ సోనబోయిన సతీష్ మాట్లాడుతూ మీ రక్తాన్ని ధారబోయండి నేను స్వాతంత్రం సాధించి పెడతానని ఉద్రూతలూగించిన సుభాష్ చంద్రబోస్ మాటలు ఆనాటి యువతరాన్ని స్వాతంత్ర సమరంలో పాల్గొనేటట్టు చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పరాశరం జయకృష్ణ ,మేకల లింగమూర్తి, శ్రీధర్ల కుమారస్వామి, శెట్టి దేవరాజు, యెగ్గడి సుస్మిత, కళాశాల సిబ్బంది రవీందర్, రాజు, లింగయ్య, వనమ్మ, విద్యార్థులు శృతి, కృష్ణవేణి, స్వాతికేయన్ పాల్గొన్నారు.

## నేతాజీ గొప్ప పోరాటయోధుడు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏవీవీ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి ప్రిన్సిపాల్ ఎస్ సంజీవ మాట్లాడుతూ నేతాజీ ఒక గొప్ప జాతీయవాది, పోరాటయోధుడని కొనియాడారు. భారత స్వతంత్రం కోసం జాతీయ కాంగ్రెస్ లో చేరి పోరాటం సాగించి శాంతియుతంగా స్వాతంత్రం లభించదని గ్రహించి ఇండియన్ నేషనల్ ఆర్మీని ఆజాద్ హింద్ ఫౌజ్ ను సింగపూర్ లో స్థాపించి బ్రిటిష్ వారిపై పోరాటం సాగించారని తెలిపారు. ఇందుకోసం మహిళా/ నారిశక్తిని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. నేతాజీ అప్పట్లో యువతను మీరు మీ రక్తాన్ని నాకు ఇవ్వండి నీకు స్వతంత్రాన్ని ఇస్తా అనే స్లోగన్ తో ఎంతోమందిని మోటివేట్ చేసి స్వతంత్ర పోరాటంలో భాగస్వామ్యం చేశారన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళపల్లి (డబ్బ) నరసయ్య ఇటీవల మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న పాలకుర్తి నియోజకవర్గ సీనియర్ నాయకుడు, తొర్రూరు మాజీ సర్పంచి పెదగాణి సోమయ్య బాధిత కుటుంబానికి 30 సంవత్సరాలుగా కొనసాగుతున్నటువంటి నిరంతర ప్రక్రియలో భాగంగా మృతుడి కుమారుడైన శ్రీకాంత్ కు 50 కేజీల బియ్యం, ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమయ్య, చంద్రయ్య, నాగరాజు, బ్రహ్మయ్య, నాగరాజు, శ్రీకాంత్, శంకర్, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై దాసరి సుధాకర్ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచం అందజేసి శాలువాతో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జి అంబాల చంద్రమౌళి మాదిగ సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు కన్నూరి సారయ్య మాదిగ, అక్కల రాజయ్య మాదిగ, భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, యువసేన జిల్లా అధ్యక్షుడు మంద తిరుపతి మాదిగ , ఎమ్మార్పీఎస్ టేకుమట్ల మండలం అధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ మాదిగ, టేకుమట్ల మండల ప్రధానకార్యదర్శి ఇల్లందుల శంకర్, టేకుమట్ల మండల గౌరవధ్యక్షులు మచ్చ సారయ్య, టేకుమట్ల మండల ప్రధాన కార్యదర్శి అంబాల సారయ్య, టేకుమట్ల మండల ఉపాధ్యక్షులు బోయిని క్రిష్టయ్య, సంయుక్త కార్యదర్శి అక్కల భద్రయ్య, టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్, నాయకులు ఇల్లందుల మూగయ్య, దసరాపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండలంలోని క్యాతంపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ముఖ్యఅతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయ మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన చేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ నెల జనవరి 26 నుంచి రాష్ట్రంలో పేద ప్రజల కొరకు నాలుగు సంక్షేమ పథకాలు అమలు చేయాలనే ఉద్దేశంతో గ్రామసభలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా ఈ పథకాలు అమలు జరుగుతుందని, నిరుపేదలపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. గత బీఆర్ఎస్ప్రభుత్వం చేసిన ఏడు లక్షల కోట్ల అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటునే పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు.

## నేతాజీ స్ఫూర్తిని కొనసాగించాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశ సేవలో ప్రజలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తిని తీసుకోవాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. బ్రిటిష్ పాలకులను పారద్రోలటానికి స్వంతంగా సైన్యం ఏర్పాటు చేసి అనేక ఉద్యమాలు చేపట్టిన వ్యక్తి అని, అటువంటి వ్యక్తి కృషిని భారతదేశ ప్రజలు మర్చిపోరన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా డివిజన్ లోని సీఆర్సీ భవన్ లో ఉన్న విగ్రహానికి కార్పొరేటర్ మరుపల్ల రవి పూలదండలు వేసి ప్రజలకు పండ్లను పంచి పెట్టారు. ఈ జయంతి కార్యక్రమంలో ఏఎస్ఐ శ్యాంసుందర్, శానిటరీ ఇన్ స్పెక్టర్ ఈసం శ్రీనివాస్, ఆర్పీల ప్రతినిధి మాడిశెట్టి మాధవి, నాయకులు వనం కుమార్, మరుపల్ల గౌతమ్, పోలేపాక రాజన్ బాబు, శెట్టి మోహన్, కళ్యాణపు వెంకటేశ్వర్లు, గజ్జి సాంబయ్య, కుండే రాజు, టం టం నరసింహ, దాసరి రాజు, వేల్పుగొండ నర్సింగ్గం, చీర రమేష్, చింతపట్ల ప్రశాంత్, ఆర్పీలు పిట్ల కవిత, కటకం రాధిక, దామెర కొండ శ్రీలత, అడుప స్రవంతి, లావణ్య, జవాన్లు రమేష్, కృష్ణ, ఆదాం, శ్రవణ్, వెంకటేశ్వర, ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్లగరిగె గ్రామంలో ..



**వరంగల్ వాయిస్, చిట్యాల :** మండలంలోని చల్లగరిగె గ్రామంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చల్లగరిగె కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండి రాజు ముఖ్య అతిథిగా పాల్గొని చంద్రబోస్ విగ్రహనికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమం నోముల శివశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల రాజిరెడ్డి, కొల్లూరి అశోక్, కుమార్ స్వామి, రఘుపతి, భద్రయ్య, రాజు, సురేందర్ తదితరులు పాల్గొని అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.

## కాజీపేట సోమిడిలో..



**వరంగల్ వాయిస్, కాజీపేట :** స్వాతంత్య్ర సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా సోమిడిలో ఆ మహనీయుడి విగ్రహానికి బీజేపీ నేతలు పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత దేశ స్వతంత్ర సంగ్రామంలో గెరిల్లా సైనికులను ఏర్పాటు చేసి బ్రిటిష్ పాలకులను ఎదురించిన ఆయన తెగువను స్మరించుకోవడం జరిగింది. యువత బోసు గారి పోరాట పటిమను స్ఫూర్తి గా తీసుకొని దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ 62 డివిజన్ అధ్యక్షుడు మేకల శ్రావణ్ యాదవ్ , మోడెం రాజేష్ గౌడ్ , సుంచు ప్రశాంత్, మూల కరుణాకర రెడ్డి, చిట్టి శ్రవణ్, భరత్ , రమేష్ , కుమార్, యాదగిరి, పూర్ణ చందర్, లింగమూర్తి, శ్రీనివాస్, అరుణ్, శేఖర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**వరంగల్ వాయిస్, టేకుమట్ల :** మండలంలోని రామకృష్ణాపూర్ (వి) గ్రామానికి సంబంధించిన చెక్క కుమార్, పిట్టల రాజేష్ లు చలివాగులో అక్రమంగా ఇసుక లోడ్ చేసి తరలించుటకు ప్రయత్నం చేస్తున్నారని నమ్మదగ్గ సమాచారం మేరకు టేకుమట్ల ఎస్ఐ స్టేషన్ సిబ్బందితో వెళ్లి వారిని పట్టుకున్నారు. అంతే కాకుండా వారి అదుపులో నుండి రెండు ట్రాక్టర్, ట్రాలీలు ఒక ట్రాక్టర్ ఇంజిన్, అలాగే ఇసుకను లోడ్ చేయుటకు వాడు బకెట్ వంటి పరికరాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేశారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని మండల ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

# 24 నుంచి స్పోర్ట్స్ మీట్

**వరంగల్ వాయిస్, ములుగు :** నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించే ములుగు బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ 24, 25 తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది. ఈ బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ ఈవెంట్స్ లో కబడ్డీ, వాలీబాల్, బ్యాడ్మింటన్, రన్నింగ్ తదితర పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే జట్లు, యువకులు, వారి పేర్లను ముందుగానే 9502126384, 8099245757.ఫోన్ ద్వారా నమోదు చేసుకోవాలని నెహ్రూ యువ కేంద్రం వలంటీర్ పురుషోత్తం యాదవ్ కోరారు.

# 30న బీసీ విద్యార్థుల సమర శంఖారావం

## ఆరేగంటి నాగరాజు గౌడ్



**వరంగల్ వాయిస్, కేయూ :** 30న బీసీ విద్యార్థుల సమర శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి ఆరేగంటి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. కాకతీయ యూనివర్సిటీలో బీసీ విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షుడు సుమన్ రాజ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి అరేగంటి నాగరాజు మాట్లాడుతూ ఈనెల 30న ఇందిరా పార్క్ లో బీసీ విద్యార్థుల సమర శంఖారావం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తులో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు గణేష్, నితిన్, సాయి తేజ్, సురేందర్, రవి, రాజేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండల పరిధిలోని చౌటపల్లి, దౌలత్ నగర్ గ్రామ సభలలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఆత్మీయ భరోసా పథకాలు, ప్రతి అర్హులైన లబ్ధిదారులకు ఇవ్వాలనే ఉదేశ్యంతో ఈ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామ సభలో లబ్ధిదారులను ఎంపిక చేసి అదేవిధంగా ఇంకా ఎవరైనా నిజమైన లబ్ధిదారులు ఉండి ఎంపిక కాకపోతే మళ్లీ పేర్లు నమోదు చేసుకొనే అవకాశం కల్పించడం కోసమే ఈ గ్రామ సభను నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో, పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారికి సీఎంఆర్ఎఫ్ సహాయనిధి 60 చెక్కులు సుమారు 18లక్షల 14వేల రూపాయల విలువ గల చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, వివిధ గ్రామ పార్టీల నాయకులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు రతన్ రావు, సునీల్ రావు, కుమార్ రావు, లచ్చా నాయక్, మండల మహిళా అధ్యక్షురాలు మాసని సువార్త, మాజీ ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, సావిత్రితో మండల గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించాలి

**నూతన మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించండి**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ వహించి నూతన మెను ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. జిల్లాలోని డోర్నకల్, కురవి మండలాల్లో ఆయన గురువారం విస్తృతంగా పర్యటించారు. డోర్నకల్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలో పిల్లలకు అందిస్తున్న విద్య బోధనల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలకు బోధించి పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలను సాధించాలని ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం డోర్నకల్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, బలపాల పిహెచ్సీలను కలెక్టర్ తనిఖీ చేసి ఆసుపత్రిలో ఔట్ పేషంట్ విభాగాన్ని పరిశీలించారు. ప్రతి రోజు వైద్య సేవల కోసం ఎంతమంది వస్తున్నారు, ఆసుపత్రి కి సంబంధించిన వాహనాలు ఎన్ని ఉన్నాయి, వాటి పరిస్థితి ఏంటి, ఆసుపత్రి లో తాగునీటి పరిస్థితి, ఎక్కడి నుంచి వస్తుందనే వివరాలతో పాటు ప్రసూతి సేవల విభాగాలను పరిశీలించిన కలెక్టర్, వైద్యాధికారులతో వాకాబు చేశారు. ఆపరేషన్ థియేటర్, మందుల విభాగాలను కలెక్టర్ తనిఖీ చేసి ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు అయ్యేట్టు చూడాలన్నారు. తనిఖీలో పాఠశాల ఉపాధ్యాయులు, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తాం

## మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందజేస్తుందని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుడే ప్పాడ్ గ్రామ పంచాయతీ ఆవరణలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కొత్త, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల పైన లబ్ధిదారుల ముసాయిదా జాబితాను సభలో చదివి గ్రామస్తులకు వినిపించారు. గూడెప్పాడు గ్రామానికి 131 ఇందిరమ్మ ఇండ్ల 170 కొత్త రేషన్ కార్డులు, 53 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, గ్రామ క్రాంతి మాజీ సర్పంచ్ జనగాం సాంబయ్య, మాజీ ఎంపీటీసీ బీరం రజనీకా రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని ఊరుగొండ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంద రాజు, దామెర ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవిందు రవి కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా పొలెపాక రాజు, అధ్యక్షుడిగా నల్ల మహేశ్, ప్రధాన కార్యదర్శిగా నల్ల రాజు, ఉపాధ్యక్షులుగా నల్ల ప్రణయ్, పొలెపాక రాజేందర్, జన్ను రమేశ్, సహాయ కార్యదర్శి గొర్రె పవన్, ప్రచార కార్యదర్శి జన్ను రాజేందర్, నల్ల అన్వేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జన్ను మల్లయ్య, మాజీ సర్పంచ్ జన్ను రాం చందర్, మాజీ ఉప సర్పంచి జన్ను విద్య సాగర్, పొలెపాక ఆరోగ్యం, పొలెపాక శ్రీనివాస్, జన్ను కమలాకర్, పొలెపాక భిక్షపతి, జన్ను సాంబయ్య, నల్ల సుధాకర్, పొలెపాక ప్రశాంత్, పొలెపాక ప్రవీణ్, పొలెపాక అర్జున్, పొలెపాక లక్ష్మి నారాయణ, జన్ను విజయ్, జన్ను సుమన్, సుదర్శన్, జన్ను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

## మున్సిపల్ చైర్మన్ అనిత రామకృష్ణ



**వరంగల్ వాయిస్, పరకాల :** స్థానిక మున్సిపల్ పరిధిలోని సీఎస్ఐ స్కూల్ లో జరిగిన మూడవరోజు ప్రజా పాలన ప్రభుత్వం పథకాల అమలుకు 11,12,13,14, ఈ ఐదు వార్డుల సభలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పరకాల మున్సిపల్ చైర్మన్ శ్రీ సోదా అనిత రామకృష్ణ విచ్చేసి సభను ఉద్దేశించి మాట్లాడారు. పేద ప్రజలను అభివృద్ధి చేయడమే ప్రజా పాలన ప్రభుత్వం లక్ష్యమని, లిస్టులో ఎవరి పేరైనా రానిచో ఆందోళన చెందవద్దని, మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. అందరి అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ కె.సుష్మ, మున్సిపల్ కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, బండి రాణి, శనిగరపు రజిని, మార్క ఉమా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఫాతిమా, పరకాల మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మ కంటి రుద్రమదేవి, అగ్రికల్చర్ ఏఈఓ శైలజ, మున్సిపల్ ఆర్ఓ రఘు, మున్సిపల్ ఆర్ఐ రవి, మెప్మా టీఎంసీ-టీ సతీష్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆశ వర్కర్లు, సిబ్బంది, ఆర్పీలు, వార్డు ఆఫీసర్స్, ఐదు వార్డుల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** మండల కేంద్రంలోని నిరుపేద ముస్లిం కుటుంబానికి చెందిన షేక్ రహీం చికెన్ సెంటర్ లో పని చేస్తూ వారి ఇంటిని పోషించుకునేవాడు. రహీం గత మూడు రోజుల క్రితం మహారాష్ట్ర లోని సిర్వంచ ఉర్సుకు వెళ్లి తిరిగి రాత్రి మహాదేవపూర్ వస్తుండగా బైకు అదుపు తప్పి కింద పడిపోవడతో రహీం తలకు బలమైన గాయాలు తలగడంతో హైదరాబాదులోని గాంధీ హాస్పిటల్ కు తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ చనిపోయాడు. విషయం తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి రహీం పార్థివదేహానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు కూడా పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ సినిమా
గురువారం 23 జనవరి 2025
7

# ఏంటి బెదిరిస్తున్నారా..?



## అభిమానులపై అనుపమ అసహనం

సోషల్ మీడియాలో సెలబ్రిటీల మీద నెటిజన్లు చేసే కామెంట్లు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. ఇక బయట హీరోయిన్లు కనిపిస్తే కొంత మంది ఆకతాయిలు హద్దులు దాటుతుంటారు. ఇక హీరో హీరోయిన్లు బయటకు వచ్చే ముందే టైట్ సెక్యూరిటీతో వస్తుంటారు. అందుకే ఈ బౌన్సర్ల కల్చర్ కూడా ఎక్కువగా పెరిగింది. అభిమానం పేరుతో కొంత మంది ఆకతాయిలు చేసే చేష్టలు హద్దులు దాటుతుంటాయి. తాజాగా అనుపమ సింపుల్‌గా ఎంట్రీ ఇచ్చే ప్రయత్నం చేసింది. ఇక అనుపమ పరదా మూవీతో త్వరలోనే ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనుపమ సింపుల్‌గా ఎలాంటి బంధోబస్తు లేకుండా వచ్చేసింది. ఇలా సినిమాలో వాడిన వాహనంతో అనుపమ సినిమాలోని గెటప్‌తోనే ఎంట్రీ ఇచ్చింది. దీంతో అనుపమని అభిమానులు చుట్టు ముట్టేశారు. దీంతో వాహనం ఎక్కువ వేగంగా ముందుకు వెళ్లలేకపోయింది. దీంతో అనుపమను ఫోటోలు తీసుకోవడం, సెల్ఫీలు తీసుకోవడం, హాయ్ చెప్పండి.. బాయ్ చెప్పండి అంటూ ఇలా అభిమానులు ఇష్టమొచ్చినట్టుగా ప్రవర్తిస్తూ వచ్చారు. దీంతో అనుపమ నవ్వుతూనే వారి మీద అసహనం వ్యక్తం చేసింది. ఏంటి? బెదిరిస్తున్నారా? హాయ్ చెప్పు.. బాయ్ చెప్పు.. అని బెదిరిస్తున్నారా? అంటూ అనుపమ తన కోపాన్ని ఆపుకుంటూనే నవ్వుతూ కౌంటర్లు వేసింది. ప్రస్తుతం అనుపమ వీడియో అయితే నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది. అనుపమకు హిట్లు వచ్చినా, ఫ్లాపు వచ్చినా కూడా గ్రాఫ్ పెరగడం లేదు.. తగ్గడం లేదు. ఎప్పుడూ అదే గ్రాఫ్‌ను మెయింటైన్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. కార్తికేయ 2, 18 పేజీస్ అంటూ మంచి హిట్లు వచ్చాయి. అయినా కూడా అనుపమకు అనుకున్న రేంజ్‌లో మళ్లీ సినిమాలు పడలేదు. ఆమె కూడా చాలా సెలెక్టివ్‌గా స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నట్టుగా కనిపిస్తోంది. అందుకే ఈ పరదా మూవీని ఏరికోరి మరీ చేసింది. సుబ్బు పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుందని అనుపమ పరదా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో చెప్పిన మాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# వర్మకు అంధేరి కోర్టు షాక్




**మూడు నెలల జైలుశిక్షతోపాటు రూ.3.72 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు**


సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మకు అంధేరీ కోర్టు షాక్ ఇచ్చింది. చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీ మూడు నెలల జైలు శిక్షను విధించింది. అంతే కాకుండా 3.72 లక్షలు నష్టపరిహారం చెల్లించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసినట్టుగా తెలుస్తోంది. 2018లో మహేష్ చంద్ర మిశ్రా వేసిన ఈ కేసులో భాగంగా కోర్టు నేడు ఈ విధంగా తీర్పునిచ్చింది. మరి వర్మ దీనిపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి. గత ఏడేళ్లు కోర్టులో వాదనలు జరుగతూనే ఉన్నాయట. కానీ వర్మ మాత్రం ఏనాడూ కోర్టులో హాజరు కాలేదని సమాచారం. దీంతో ఆగ్రహించిన కోర్టు వర్మకు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి ఇలా తీర్పుని ఇచ్చింది. వర్మ ప్రస్తుతం కమ్ బ్యాక్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గానే సత్య రీ రిలీజ్ సందర్భంగా వర్మ రియలైజ్ అయ్యాడు. తాను ఇంత గొప్ప సినిమాల్ని తీశానంటే నమ్మబుద్ధి కావడం లేదని, తనకు పరిశ్రమ ఇచ్చిన అవకాశాల్ని ఉపయోగించుకోలేదని, మధ్యలో పిచ్చి పిచ్చి చిత్రాలన్నీ చేశానని వర్మ పశ్చాతాప్పడ్డాడు. ఇక తాను మంచి చిత్రాలే తీస్తానని చెప్పుకొచ్చాడు. ఈ క్రమంలోనే సిండికేట్ అనే ఓ కొత్త మూవీ గురించి ప్రకటించాడు. టైటిల్‌తో పాటుగా సినిమా కాన్సెప్ట్‌ను కూడా పంచుకున్నాడు. క్రైమ్ ఎప్పుడూ అంత కాదని, రూపం మార్చుకుంటుందని, మనుషులే జంతువుల కంటే క్రూరమైన వాళ్లు అనే కాన్సెప్టులతో సిండికేట్ సినిమా ఉంటుందని వర్మ చెప్పుకొచ్చాడు. చూస్తుంటే మళ్లీ సర్కార్, సత్య రేంజ్‌లో మూవీని వర్మ ప్లాన్ చేసినట్టుగా కనిపిస్తోంది. త్వరలోనే సిండికేట్ కాస్ట్ అండ్ క్రూ గురించి ప్రకటిస్తానని వర్మ తెలిపాడు. మరి వర్మ మాటలు ఇప్పుడు నిర్మాతలు నమ్మే స్థితిలో ఉన్నారా? అసలు వర్మ చిత్రాలు అంటే ఆడియెన్స్ చూస్తారా? అన్నది అనుమానమే. గత కొన్నేళ్లుగా పిచ్చి, అడల్ట్, పనికి రాని చిత్రాలు తీస్తూ వర్మ తన ఇమేజ్‌ను తానే సర్వ నాశనం చేసుకున్న సంగతి తెలిసిందే.

# మరో వెబ్‌సిరీస్‌లో సమంత

తెలుగు, తమిళం, హిందీ భాషల్లో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న భామల్లో ఒకరు సమంత. సిటాడెల్ వెబ్ ప్రాజెక్టతో బిజీగా మారిన ఈ బ్యూటీ.. విడుదల తర్వాత రిలాక్సేషన్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. సమంత క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం యూఎస్ టూర్‌లో ఉన్న విషయం తెలిసిందే. యూఎస్‌లో తన వర్కవుట్ సెషన్‌తోపాటు ఇతర కార్యకలాపాల గురించి అప్‌డేట్స్‌ను నెట్టింట షేర్ చేసుకుంది. అయితే సామ్ తన లాంగ్ ట్రిప్ వెకేషన్ ముగించుకొని ఇండియాకు తిరిగొచ్చేసింది. బుధవారం చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్‌లో పాల్గొన్నది. చెన్నైలోని సత్యభామ యూనివర్సిటీలో వరల్డ్ పికిల్‌బాల్ లీగ్ కోసం చెన్నై సూపర్ చాంప్స్ జెర్సీని లాంచ్ చేసింది. ఈవెంట్ ముగిసిన తర్వాత ముంబైకి పయనమైంది. మళ్లీ చాలా కాలం తర్వాత తన కొత్త వెబ్ సిరీస్ వెబ్ సిరీస్ షూట్‌లో జాయిన్ అయింది. ఇప్పుడీ అప్‌డేట్‌తో ఫుల్ ఖుషీ అవుతున్నారు సామ్ అభిమానులు. విజయ్ దేవరకొండతో చివరగా ఖుషి సినిమాలో నటించింది సమంత. ఈ సినిమా తర్వాత తెలుగులో మళ్లీ కొత్త ప్రాజెక్టు ప్రకటించలేదు.




# నేను మనీని బ్లాక్‌లో తీసుకోను ..



2025 సంక్రాంతి కానుకగా వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మొదటి వారం రోజుల్లో రూ.230 కోట్ల వసూళ్లు రాబట్టింది. కేవలం తెలుగులో విడుదల అయ్యి ఈ స్థాయి వసూళ్లు సాధించడం రికార్డ్‌గా చెప్పుకోవచ్చు. తెలుగులో మాత్రమే విడుదల అయ్యి పాన్ ఇండియా సినిమాల రేంజ్‌లో వసూళ్లు సాధిస్తున్న ఈ సినిమాకి సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేశారు. దిల్ రాజు ఐటీ రైడ్స్ జరుగుతున్న కారణంగా ఈ మీడియా సమావేశంకు హాజరు కాలేదు. హీరోయిన్స్ ఇద్దరూ మొన్నటి వరకు హైదరాబాద్‌లో ఉండి వెళ్లి పోయారు. దాంతో ఈ సక్సెస్ మీట్‌లో హీరో వెంకటేష్, దర్శకుడు అనిల్ రావిపూడి, సంగీత దర్శకుడు భీమ్స్ పాలు పాల్గొన్నారు. సినిమా సక్సెస్ నేపథ్యంలో మీడియాతో తమ అనుభవాలను, సంతోషాన్ని పంచుకున్నారు. ఆ సమయంలో రిపోర్టర్స్ పలు ప్రశ్నలను వీరిని అడిగారు. వెంకటేష్ గారితో ఒక రిపోర్టర్... ఐటీ రైడ్స్ గురించి నిర్మాతలతో మాట్లాడిన సమయంలో హీరోలు కనుక తమ పారితోషికంను మొత్తం వైట్ తీసుకుంటే ఏ నిర్మాత బ్లాక్ మనీ ఇవ్వాల్సిన అవసరం లేదు అంటున్నారు.. దీనిపై మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించారు. అందుకు వెంకటేష్ స్పందిస్తూ.. ఇతర హీరోల విషయం తనకు తెలియదు కానీ, తాను మాత్రం ఫుల్ వైట్. తీసుకునేది కొంచమే, ఎక్కువ తీసుకోను.. అదీ ఆఫీస్ వాళ్లు తీసుకుంటారు అన్నారు. తాను పారితోషికం ఎక్కువ తీసుకోనని, తీసుకునే కొంత మొత్తాన్ని పూర్తిగా వైట్ మనీగా తీసుకుంటానని వెంకటేష్ క్లీయర్‌గా చెప్పుకొచ్చారు.

# ఇంకా హార్డ్‌వర్క్ చేయి



**డైరెక్టర్ రవిపూడికి చిరంజీవి సలహా**

సినిమాకు బ్లాక్ బస్టర్ సక్సెస్ దక్కడంతో దర్శకుడు అనిల్ రావిపూడి పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్‌తోనూ దూసుకు పోతున్నారు. సినిమా విడుదల తర్వాత వరుస ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో అనిల్ రావిపూడి మాట్లాడుతూ సినిమా కోసం తాను అనుకున్న నటీనటులను, సాంకేతిక నిపుణులను తీసుకున్నాను. ఎక్కడా రాజీ పడాల్సిన అవసరం రాలేదని అన్నారు. నిర్మాతలు దిల్ రాజు, శిరీష్ గారు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చారని, బడ్జెట్ విషయంలో తాను అనుకున్న దానికి వారు ఓకే చెప్పారని అన్నారు. నిర్మాతలు తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ వారు ఎన్నో గొప్ప విజయాలను అందుకున్నారు, నాపై వారు చూపించే అభిమానంతో అలా మాట్లాడారని చెప్పుకొచ్చారు. అనిల్ రావిపూడి తదుపరి సినిమాను మెగాస్టార్ చిరంజీవితో చేయబోతున్న విషయం తెల్సిందే. కనుక సంక్రాంతికి వస్తున్నాం సినిమాపై మెగాస్టార్ రియాక్షన్ ఏమై ఉంటుంది అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి ఆ విషయమై స్పందిస్తూ... చిరంజీవి గారు ఊర్లో లేరు. ఆయన సినిమా రిజల్ట్ గురించి తెలిసి నాకు మెసేజ్ చేశారు. చాలా సంతోషంగా ఉంది, మన సినిమాకు ఇంకా ఎక్కువ హార్డ్ వర్క్ చేయి అని చెప్పారు. సినిమా చూసి ఉంటే తప్పకుండా ఫోన్ చేసి మరిన్ని విషయాలను ఆయన చెప్పేవారు. ఈ సినిమా ఫలితంతో ఆయన చాలా సంతోషంగా ఉన్నారని అనిల్ రావిపూడి పేర్కొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

గురువారం, జనవరి 23, 2025



# తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ చాప్టర్ క్లోజ్

- ప్రజలను రెచ్చగొడితే సహించేది లేదు
- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేరుస్తున్నామని, నాలుగు నెలలు ఆలస్యమైనా ఇచ్చిన హామీలు నెరవేర్చడం ఖాయమని, గ్రామ సభలు ఏర్పాటు చేసి లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం హనుమకొండ అశోక హోటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలకు డిస్టర్బ్ చేస్తూ, ప్రజలను రెచ్చగొడితే సహించేది లేదన్నారు. పదేళ్లలో చేసింది లేదు, మేము చేస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారని బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీ చాప్టర్ క్లోజ్ అని చెప్పారు. పార్టీలో మిగిలిన నలుగురు మా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బావా బామ్మర్దులు ఇద్దరు తలుపులు పెట్టుకొని ఇంట్లో కూర్చోవాల్సిందేనన్నారు. దున్నపోతుల్లా తిని బలిసిన నేతలు ఇప్పుడు లొల్లి చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. పేదల బతుకులు ఆగం చేసేలా ప్రవర్తిస్తే తోలు తీసి కట్టేస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ హయంలో జరిగిన అక్రమాలు మా ప్రభుత్వంలో జరగవన్నారు. కాంగ్రెస్ కు మంచిపేరు వస్తుంటే గులాబీ పార్టీ ఓర్చుకోవట్లేదని తెలిపారు. హద్దు మీరి ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. గ్రామ సభల్లో గొడవలు చేసేది బీఆర్ఎస్ నాయకుల తొత్తులు మాత్రమేనని పేర్కొన్నారు. పేదలను అయోమయానికి గురి చేసి పబ్బం గడుపుతున్నారు. నాలుగు రోజులు ఆలస్యమైనా అసలైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందిస్తామని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, టీపీసీసీ కార్యదర్శి ఈ.వీ. శ్రీనివాస్ రావు, కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, మామిండ్ల రాజు, గుంటి శ్రీనివాస్, చీకటి శారద ఆనంద్, మానస రాంప్రసాద్, విజయలక్ష్మి సురేందర్, మాజీ కార్పొరేటర్లు నసీం జహాన్, తాడిశెట్టి విద్యాసాగర్, మహమ్మద్ అబుబాకర్, వీరగంటి రవీందర్, అనుబంధ సంఘాల అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, బంక సరళ, డాక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన..




**వరంగల్ వాయిస్, వడ్డేపల్లి :** ప్రతీఒక్కరు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిఅన్నారు. గురువారం పింగిలి డిగ్రీ కాలేజీ లో జరిగిన రోడ్డు భద్రత అవహాహన కార్యక్రమంలో నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. నెహ్రూ యువ కేంద్ర, ట్రాఫిక్ పోలీస్, రోడ్డు ట్రాన్స్ పోర్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా సుభాష్ చంద్రబోసు జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి, స్వామి వివేకానంద స్వామి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు ఈ.వీ.శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, డీటీసీ పుప్పాల శ్రీనివాస్, పింగిలి కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ సుహాసిని, డాక్టర్ రామకృష్ణా రెడ్డి, పలువురు సీఐలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు

## మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** రాంనగర్ లోని తన నివాసంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. ఒక్కొక్కరిగా ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి ఆయా శాఖలు అధికారులను ఫోన్లలో సంప్రదించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. సులువుగా పరిష్కరించాల్సిన సమస్యల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను మంత్రి సురేఖ మందలించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనుకాడనని మంత్రి సురేఖ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం జనవరి 26 నుంచి అమలు చేస్తున్న నూతన పథకాలు అర్హులకు అందేలా ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నందున ఈ విషయంలో ఆందోళన చెందవద్దని మంత్రి సురేఖ ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాల విషయంలో లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అని మంత్రి తేల్చి చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# ప్రజా పాలన కాదు.. నియంత పాలన

- అవినీతికి కేరాఫ్ అడ్రస్ కడియం కుటుంబం
- మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య

**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దౌర్జన్యంగా పాలన కొనసాగిస్తుందని, ప్రజాపాలన కాదు.. నియంత పాలన అని, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మోసం చేయడంలో ఘనుడని మాజీ డిప్యూటీ సీఎం తాటికొండ రాజయ్య విమర్శించారు. గురువారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు దీక్షా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ ముసిపట్ల విజయ్, మాజీ ఎంపీపీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి వై.కుమార్ గౌడ్ అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గతంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ ను నమ్మించి మోసం చేసిన చరిత్ర కడియం శ్రీహరిదని దుయ్యబట్టారు. అవకాశవాది ఊసరవెల్లి ఎప్పటికప్పుడు పార్టీలు మార్చే కడియం శ్రీహరిని ఈ ప్రాంత ప్రజలు తరిమికొడతారని ఆయన హెచ్చరించారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ కడియం శ్రీహరి కుటుంబమని ఆయన విమర్శించారు. ఉప ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ చేవెల్లి సంపత్, ఆకుల కుమార్, గూడ కిరణ్ కుమార్, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, నాగేశ్వరరావు, మహిళా నాయకురాలు తిప్పారావు రమ్య బాబురావు, మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కూలీలతో కాసేపు కడియం..

## పొలంలో పని చేస్తున్న మహిళలతో ముచ్చట

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీలను గురువారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆప్యాయంగా పలకరించారు. కూలీలు వేరుశెనగ చేనులో పనులు నిర్వహిస్తున్న క్రమంలో అటుగా వెళ్తున్న మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కారు ఆపి వారి వద్దకు వెళ్లారు. కూలీలతో మమేకమై ముచ్చటించారు. పొలం పనులు ఏ విధంగా సాగుతున్నాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవసాయానికి పెద్దపీట వేశారని తెలిపారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా తమ వద్దకు వచ్చి కూలీల కష్టాలు తెలుసుకున్నందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల మహబూబాబాద్ విద్యార్థులకు రోడ్డు సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్ టేక్ చేయడం, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జనవరి 1 నుంచి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతాయతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్స్ వెంకట్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ భూక్యా సిరి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ హత్యకేసులో నిందితుడి అరెస్ట్

- ఇరువురి మధ్య ఘర్షణకు అక్రమ సంబంధమే కారణం
- వివరాలు వెల్లడించిన ఏసీపీ దేవేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, సుబేదారి :** నిన్న పట్టపగలే ఆటో డ్రైవర్ కత్తితో దాడి చేసిన హత్య కేసును ఛేదించి నిందితుడిని గురువారం సుబేదారీ ఇన్ స్పెక్టర్ పి.సత్యనారాయణ రెడ్డి అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా సుబేదారి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి వివరాలను వెల్లడిస్తూ నిన్న జరిగిన మర్డర్ కేసులో నిందితుడైన కాజీపేట మండలం మడికొండకు చెందిన ఏనుగు వెంకటేశ్వర్లు (47)ను హనుమకొండ బస్టాండ్ లో సుబేదారి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు గురైన మాచర్ల రాజు కుమార్, నిందితుడు మడికొండకు చెందిన ఒక మహిళతో ఇద్దరు అక్రమ సంబంధం పెట్టుకున్నారు. ఈ విషయంలో ఇద్దరి మధ్యన ఘర్షణ జరిగి నిందితుడు రాజుకుమార్ పై కక్ష్య పెంచుకొని ఎలాగైనా అతన్ని చంపాలని పథకం వేసుకొని తన ఆటోలో కత్తి పెట్టుకొని రాజుకుమార్ ను ఫాలో అయ్యాడు. బుధవారం ఉదయం 11.40 గంటలకు సదరు రాజుకుమార్ తన ఆటోలో హనుమకొండ నుంచి మడికొండకు వెళుతుండగా, అదాలత్ లోని డీ-మార్ట్ ఎదురుగా నిందితుడు రాజుకుమార్ అడ్డగించి గొడవ పడి కత్తితో కడుపు, ఛాతీలో పొడిచి చంపి ఆటో వేసుకొని పారిపోయాడు. హత్య కు ఉపయోగించిన ఆటో, కత్తి, సెల్ ఫోన్ చూపించగా పోలీసులు స్వాధీనం చేసుకొని నిండితుణ్ణి అరెస్ట్ చేశారు. హత్య కేసును చేదించిన ఇన్ స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com